www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 డిసెంబర్ 2023
5
అన్నమయ్య



యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక


మండల అధ్యక్షులు జి.నాగేంద్ర


మండల ప్రధాన కార్యదర్శి కె.శివయ్య

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల శాఖ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులుగా జి.నాగేంద్ర, ప్రధాన కార్యదర్శిగా కె.శివయ్య, కోశాధికారి కె.రామచంద్ర, గౌరవాధ్యక్షులు కె.పాపయ్య, ఉపాధ్యక్షులు పి.రవి చంద్ర ప్రసాద్, మహిళా ఉపాధ్యక్షులుగా బి.సుమలత, సిపిఎస్ మండల కన్వీనర్‌గా కె.శివ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు జిల్లా అధ్యక్షులు బి.హరిప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కౌన్సిలర్లుగా డి.చెంగల్‌రాజు, ఎం.నాగేశ్వర్ గౌడ్, పి.వెంకట సుబ్బయ్య, పిఎల్ఎన్‌వి.ప్రసాద్, కె.వీరయ్య, ఆర్.సుబ్రమణ్యం, బి.హరినాథ్, పి.శివయ్య, కె.నరసయ్య, పి.మంజుల వాణి, పి.కవిత, ఆర్.రెడ్డెమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని చెప్పారు. సమావేశంలో రాజంపేట మండల యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక శిబిరాలు

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గిరీష


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటర్ల జాబితా సవరణపై శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గిరీష రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ముసాయిదా ప్రచురణ నుంచి నేటి వరకు పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లు, 18-19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు పెండింగ్, ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ, పిఎస్ఇలు, డిఎస్ఇలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితా పై మీడియాలో వచ్చిన అంశాలలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీష, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎస్‌డిసి శ్రీలేఖ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఇందుకు ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఫారం 9, 10, 11, 11ఏ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితాలో చేర్పులు తొలగింపులు తీసుకున్న పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. డిసెంబర్ 2, 3 శని, ఆదివారాలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్ఒలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. డిసెంబర్ 9 లోపు పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అనామిలీస్ ఓట్లు, పిఎస్ఇ, డిఎస్ఇ జనరేషన్ పక్కాగా చేయాలన్నారు. బల్క్‌గా అందిన దరఖాస్తులపై కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటర్ను కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు తొలగింపులు మృతులు సంబంధించి బిఎల్ఒలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నిరంతరం ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ పనిలో నిమగ్నం కావాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ నియోజకవర్గ ఈఆర్ఒలతో మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్ పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా శని, ఆదివారాలలో ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా ముసాయిదా ఓటర్ల జాబితాపై బిఎల్ఒలతో ప్రత్యేక శిబిరం నిర్వహించాలన్నారు. అభ్యర్థనలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల నిమిత్తం అందిన దరఖాస్తు వివరాలను రిజిస్టర్‌లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభ్యర్థనలు అభ్యంతరాలను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. అలాగే మీడియాలో వచ్చే వార్తలపై కూడా దృష్టి సారించి వాటి పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టి నమోదు చేయించాలని ఇందుకు జిల్లాలో యువ ఓటర్ల నమోదు స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమాల షెడ్యూల్‌ను రూపొందించి జిల్లా కేంద్రానికి పంపాలని చెప్పారు. పిఎస్ఇ, డిఎస్ఇ జనరేషన్‌పై క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన చేసి పరిష్కారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాన ముసురు

మోస్తరు జల్లులతో సరి
రబీ ఆశలపై సందేహాలు
రాష్ట్రంలోనే అధిక వర్షపాత లేమి

జిల్లాలో ముసురు వాతావరణం కొనసాగుతోంది. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం ఉంటుందనే వాతావరణశాఖ హెచ్చరికల ప్రభావం కనిపిస్తోంది. ఆకాశమంతటా తెల్లటి మబ్బులతో కూడిన వాతావరణం కొనసాగుతోంది. చల్లటి గాలులతో కూడిన చలివాతావరణం కొనసాగింది. మధ్య మధ్యలో మోస్తరు జల్లుల సందడి కనిపించింది. ఫలితంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్ సాగుకు అవసరమైన రీతిలో వర్షపాతం నమోదు గాకపోవడం ఆందోళన కలిగించింది. రబీ సీజన్‌లో నేటి వరకు -91.2 శాతం రాష్ట్రంలోనే అత్యధిక లోటు వర్షపాతం కొనసాగుతున్న నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది.

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

జిల్లాలోని కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ రెవెన్యూ డివిజన్లలో 36 మండలాలున్నాయి. వీటి పరిధిలోని 26 మం డలాల్లో వ్యవసాయ బోర్ల కిందకే వరి సాగు పరిమితమైంది. మిగిలిన బుడ్డశనగ, వేరుశనగ, మి నుములు, పత్తి, సోయామీన్ సాగుకు ఆశాజనక వర్షపాతం కోసం రైతాంగం ఎదురుచూస్తోంది. అన్నమయ్య జిల్లాలో రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి నియోజకవర్గాల్లో పండ్లతోటలతో సహా వేరుశనగ తదితర పంటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. ఖరీఫ్‌లో వర్షాలు కురివని నేపథ్యంలో రబీలో మోస్తరు వర్షపాతం నమోదుపై రైతులు పెం చుకున్న ఆశలు అడియాశలు అవుతుండడం గమనార్హం.

పదును దాటని వర్షం

జిల్లాలో పదునుపాటి వర్షపాతం నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలో 51 మండలాల్లో చేతివేళ్లపై లెక్కించదగిన రీతిలో మోస్తరు జల్లులతో కూడిన వర్షపాతం నమోదుకు పరిమితమైంది. కడప, రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి నియోజకవర్గ ప్రాంతాల్లో మోస్తరు జల్లులతో కూడిన వాతావరణంతో సరిపెట్టింది. ఫలితంగా కడప జిల్లా వ్యాప్తంగా 3.76 లక్షల ఎకరాల్లో 2.80 లక్షల ఎకరాల వరకు బీళ్లుగానే మిగిలి పోయాయి. రబీలో ఖరీఫ్ తరహా వర్షాభావ పరిస్థితులే కొన సాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. రబీలో నేటి వరకు 33 శాతం లోటు వర్షపాతం కొన సాగు తుండడం గమనార్హం.


చాపాడు : ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం తడవకుండా ప్లాస్టిక్ పట్టలు కప్పిన రైతులు

బుడ్డశనగ సాగు ప్రశ్నార్థకం!

జిల్లాలోని 26 నుంచి 33 మండలాల్లో నూనె గింజల ఆధారిత పంటలు సాగు కావడం తెలిసిందే. ఖరీఫ్ సీజన్ నాటి పరిస్థితులే కొనసాగుతున్న నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో ప్రధాన ధాన్య ఆధారిత పంటలైన బుడ్డ శనగ, వేరుశనగ, పత్తి, మినుములు, సోయాబీన్ ప్రధాన పంటల సాగుకు అవసరమైన పదును పాటి వర్షం నమోదు గాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2023-24 రబీ సీజన్ సాగులో నూనె గింజల ఆధారిత అత్యధిక వాటా వీటిదే. గతేడాది తరహాలోనే బుడ్డశనగ సుమారు 2,32,360 ఎకరాలు, మినుము 22,915 ఎకరాల్లో గణనీయంగా సాగవుతోంది. వీటితోపాటు వేరుశనగ, పత్తి, సోయాబీన్ పంటలు సాగవుతున్నాయి. ప్రతి ఏటా అక్టోబర్ ఒకటి నుంచి ఆశాజ నకంగా వర్షపాతం నమోదు కావడం తెలిసిందే. గత వాతావరణ పరిస్థితులకు వ్యతిరేకంగా ఆశా జనక వాతావరణ పరిస్థితుల లేమి కారణంగా సుమారు 22 రకాల సాగు ప్రశ్నార్థకంగా మారింది.

బి.కొత్తకోట తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

- కలెక్టరేట్ ఎదుట నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ దొంగ 1బిని సృష్టించిన బి.కొత్తకోట తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. దొంగ 1బి సృష్టించిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కొత్తకోట మండలంలోని రెవెన్యూ గ్రామం స్వనెంబర్ 427 బి2బి నందు పోతగాళ్ళ వెంకట్రమణ ఖాతా నెంబర్ 269, ఆవుల వేమన్న ఖాతా నెంబర్ 298, పోతగాళ్ళ వీరప్ప ఖాతా నెంబర్ 961, పోతగాళ్ళ రమణ ఖతా నెంబర్ 962లతో 2.27 ఎకరాల భూమికి ఇ-పాస్ పుస్తకాలు వున్నాయని, వీరికి ప్రభుత్వం నుండి రైతు బరోసా కూడా జమ అవుతున్నదని, పంట రుణాలు పొందినట్లు వివరించారు. ఇంకా కొందరు ఇసి డాక్యుమెంట్ల ఆధారంగా పాసుపుస్తకాలు మంజూరు చేయాలని బి.కొత్తకోట తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారని తెలిపారు. పాస్‌పుస్తకాలు ఉన్నవారందరూ మదనపల్లి వ్యవసాయ అభివృద్ధి సహకార బ్యాంకులో రుణం తీసుకుని వ్యసాయి బావిని ఏర్పాటు చేసుకుని వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారని వివరించారు. భూ కబ్జాదారులతో కుమ్మక్కైన బి.కొత్తకోట తహశీల్దార్ రఫిక్ అహ్మద్ భూ రికార్డులను పరిశీలించకుండా, నిబంధనలు పాటించకుండా, రాజకీయ, ఆర్థిక ప్రలోభాలకు తలొగ్గి పెద్దకోనప్ప పేరుతో ఖాతా నెంబరు 1273ను సృష్టించి 1బి మంజూరు చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై కలెక్టర్ జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని, దొంగ 1బి సృష్టించిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, నాయకులు రామచంద్ర, డి.సివెంకటయ్య, మాధవ పాల్గొన్నారు.


జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి : 'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పూర్తి స్థాయిలో అన్ని విధాల అభివృద్ధి చెందిన ఏ పట్టణానికి తీసిపోని విధంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ అధికారులు, సచివాలయ ఆమెనిటీస్‌ల సమీక్షా సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ జరగనంత అభివృద్ధి పట్టణంలో జరుగుతోందన్నారు. నీళ్ల ట్యాంకర్ల కోసం కొట్లాటలు జరిగే పరిస్థితుల నుంచి మూడు నాలుగు రోజులకొకసారి తాగునీరు సరఫరా అవుతోందన్నారు. ఆరు నెలల కాలంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. గ్రేడ్-3 స్థాయి నుంచి గ్రేడ్-1గా అప్ గ్రేడ్ అయి, తదనంతరం స్పెషల్ గ్రేడ్ స్థాయికి చేరుకున్నామన్నారు. పనుల పూర్తిపై ఇంజినీరింగ్ శాఖ పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు పన్నులు చెల్లిస్తున్నందున మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా వెనకడుగు వేయమన్నారు. మున్సిపాలిటీలో అదనంగా 60 మంది పారిశుధ్య కార్మికులును నియమించామన్నారు. ఇంటింటికీ చెత్తసేకరణ వాహనం వెళ్తోందని, పారిశుధ్యపు చర్యలను మరింతగా మెరుగుపరచాలన్నారు. ఆమెనిటీస్ అభివృద్ధి పనులలో పిల్లర్స్‌గా పనిచేయాలని, పనిచేస్తున్న వారిని ప్రోత్సహిస్తామన్నారు. పెండింగ్ పనులను ఇరవై రోజుల్లో పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. ఒక నెలపాటు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు విధులు నిర్వర్తించాలన ఆమెనిటీస్‌ను కోరారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్మితమవుతున్న వాటర్ ట్యాంక్ పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణాల పనులు పూర్తయిన వెంటనే మినిమమ్ ఇరవై నాలుగు గంటల్లోగా రికార్డ్ చేసి బిల్లులు పెట్టాలన్నారు. జగనన్న కాలనీ కి ఆర్చి నిర్మాణాలపై ఆరా తీశారు. రాబోయే తరాలు గుర్తించుకునే విధంగా శాశ్వత భవనాలకు శిబ్యాల దగ్గర ఎపిఐఐసికి వెయ్యి ఎకరాలును త్వరలో కేటాయిస్తామని తెలిపారు. బాలికలకు మూడవ తరగతి నుంచి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలో విద్యాలయాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పీజీ సెంటర్, కేంద్రీయ విద్యాలయం, నగర వనం, స్పోర్ట్స్ విలేజ్, శిల్పారామం, కలెక్టర్ బంగ్లా, జెసి బంగ్లా, ఎస్పీ బంగ్లా కోసం, ఇంకా అనేక అభివృద్ధి పనులకు భూమి కేటాయించామన్నారు. సమావేశంలో కమిషనర్ గంగాప్రసాద్, డిఇ సుధాకర్ నాయక్, ఆర్ఐ మల్లికార్జున, ఎఇ కృష్ణారెడ్డి, సుబ్బారాయుడు, షబ్బీర్, మురికినాటి వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస రాజు, రియాజ్, పట్టణ కన్వీనర్ రియాజుర్ రెహమాన్, నాసీర్, సలీం పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

'భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం-27తో ప్రజల ఆస్తులకు భద్రత ఉండదని, తక్షణం రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట రాయచోటి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది శ్రీనివాసులురెడ్డి, బార్ వైస్ ప్రెసిడెంట్ పగడాల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టంతో పేదల భూములన్నీ కూడా భూస్వాముల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. భూ హక్కుల చట్టం-27 అమలులోనికి వస్తే ఇప్పటివరకు భూములకు ఉన్న 30 రకాల రికార్డులన్నీ రద్దయిపోతాయని వాటి స్థానంలో ఒకే ఒక టైటిల్ రిజిస్టర్ ను రెవెన్యూ అధికారులు తయారు చేస్తారని దీనినే ఫైనల్ హక్కుగా ప్రభుత్వం నిర్ధారిస్తుందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బార్ సెక్రెటరీ నాగమల్లు, ఆర్.ఆనంద్ కుమార్, రాజ్ కుమార్ రాజు, రాజకుమారి చంద్రిక, రెడ్డయ్య, హ్యూమన్ భాష, ఖాదర్బాషా, నాగముని, చిన్నయ్య, రామాంజనేయులు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మిథున్‌రెడ్డి, 'చింతల'ను గెలిపించుకుందాం

- రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

నియోజకవర్గాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డిలను రాబోయే ఎన్నికల్లో మళ్లీ భారీ ఆధిక్యతతో గెలిపించుకుందామని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం చింతపర్తిలో జరిగిన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలోని ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజ లకు మోసం చేసిన చంద్రబాబు నాయుడన్నారు. వంద శాతం హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల కాలం లోనే దాదాపు రూ.3వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో అమలు జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు నీళ్ల భాస్కర్, మండల సచివాలయాల కన్వీనర్ రాయుడు, ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, వైస్ ఎంపిపిలు డాక్టర్ వెంకటరమణ, కిరణ్ కుమార్, నాయకులు మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఓరుగంటి రమేష్, శ్రీనివాసులు, ద్వారకనాథ్‌రెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

లోకల్ జాబ్స్ వెబ్‌సైట్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రాయచోటి :లోకల్ జాబ్స్ వెబ్ సైట్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రాయలసీమ జోన్ కామండో ఎస్‌సి మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఎపి వెబ్ సైట్ నిర్వహికులు వి.వినయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర వెబ్ సైట్ నిర్వాహకులు శ్రీరామ్ మాట్లాడుతూ ఉపాధి కల్పన పొందే అందుకు ఎంతగానో పడుతుందన్నారు. ఈ LocalJobz.in వేదికగా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుందన్నారు.

రేపు యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

- జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 3వ తేదీన రాజంపేట పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశం ఉదయం 9.30 గంటల నుంచి యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా ద్వితీయ కౌన్సిల్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం, పాత పెన్షన్ విధానం సాధన, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు, బోధనలో ఎదురవుతున్న ఇబ్బందులు మొదలైన సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపైన కూడా సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్‌రాజు, జిల్లా కార్యదర్శి రమణయ్య, మండల అధ్యక్షుడు జి.నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి కె.శివయ్య, జిల్లా కౌన్సిలర్‌లు పి.వెంకట సుబ్బయ్య, కె.శివకుమార్ లు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రాజకీయ పార్టీల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం : గిరీష


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు అందించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ విసి హాల్‌లో ఓటర్ జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందించిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి ఎటువంటి సమాచారం కావాలన్నా పేపర్ మీద క్లియర్‌గా రాసి ఇవ్వాలని కలెక్టర్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శని, ఆదివారం రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్ఒలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉంటారని అర్హత ఉన్న ఓటర్లందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతి గ్రామంలో మైకుల ద్వారా ముమ్మర ప్రచారం చేయించాలని ఆర్‌డిఒలకు తెలిపారు. ఈ నెల 9 లోపు పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. బల్క్‌గా అందిన దరఖాస్తులపై ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటర్ను కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు తొలగింపులు మృతులు సంబంధించి బిఎల్ఒలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నిరంతరం ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ పనిలో నిమగ్నం కావాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అతి ముఖ్యమైనదని 18 ఏళ్లు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 18 ఏళ్లు పూర్తయిన వారందరినీ ఓటర్లుగా నమోదు చేసుకునే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జనవరి-1, 2024కి, 18 ఏళ్లు వచ్చేవారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ 18 ఏళ్లు పూర్తయిన వారందరినీ ఓటర్‌గా నమోదు చేసేందుకు కృషి చేయా లన్నారు. జంక్ క్యారెక్టర్స్, 10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండింగ్‌లో ఉన్న వాటికి సంబంధించి ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరిస్తామన్నారు. ఈ నెల 4వ తేదీ నుంచి జిల్లాలో ఇవిఎంలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని ప్రతి సెక్టార్లో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన నిర్వహిస్తామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లె, రాజంపేట ఆర్‌డిఒలు రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, పాల్గొన్నారు.


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న సర్పంచ్

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-పీలేరు

స్వచ్ఛ పీలేరు లక్ష్యంగా వార్డుబాట కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సర్పంచ్ షేక్ జీనత్‌షఫి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 15వ వార్డు పరిధిలోని కామాటంవారిపల్లిలో పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో తమ సిబ్బంది ప్రజారోగ్యం కోసం చేపట్టే రోజువారీ కార్యక్రమాలతో పాటు, వార్డు బాట ప్రత్యేక కార్యక్రమం ద్వారా కూడా మురుగు నీటి కాలువలు శుభ్రం చేయించడం, ప్రజల అవసరాన్ని గుర్తించి ఆయాచోట్లలో కొత్తగా వీధి దీపాల ఏర్పాటు, ఉన్న వాటిని మరమ్మతు చేయించడం, తాగునీటి సమస్యలను పరిష్కరించడం వంటి పనులను కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలను ఆరోగ్యంగా ఉంచడం ద్వారా వారి అభివృద్ధికి తోడ్పాటు అందించిన వారమవుతామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హుమయున్, వార్డు సభ్యులు సుకన్య, హబీబ్, పంచాయతీ ఇఒ ప్రసాద్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, విఆర్ఒ శిల్ప, 4వ సచివాలయం కార్యదర్శి బావాజాన్, సిబ్బంది, వైసిపి నాయకులు జావీద్, పెద్దోడు, పిక్కా రమణ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-రాయచోటి

గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు తిరుపతిలో ప్రముఖ పేరెన్నిక గల కోచింగ్ సెంటర్ ద్వారా గ్రూప్-2లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్‌సలోం తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు ఐటిడిఎ (యానాదులు) నెల్లూరు కార్యాలయపు ప్రాజెక్టు పరిధిలోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాలలోని నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు తిరుపతి పట్టణంలోని ప్రముఖ పేరెన్నికగల కోచింగ్ సెంటర్ ద్వారా గ్రూప్-2 నందు ఉచిత భోజన వసతితో కూడిన కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున పై తెలిపిన జిల్లాలలోని నిరుద్యోగ యువతీ యువకులు గ్రూప్-2 నందు శిక్షణ తీసుకొ నుటకు 5-12-2023 వ తేదీలోగా ఆయా జిల్లాలలోని డీఎస్ టి డబ్ల్యు, ఈవో, డిటిడబ్ల్యుఓ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, నకళ్ళను దరఖాస్తు జతపరచాలన్నారు. ఇతర వివరములకు ఎం.బాలాజీ, సెంటర్ మేనేజర్, సెల్ నెంబర్ 8187899877 ను సంప్రదించాలన్నారు.

ఎన్‌సిసిలో 'మిట్స్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ ఇంజినీరింగ్ కాళాశాలలో బిటెక్ సిఎస్ఇ రెండవ సంవత్సరం విద్యార్థి లోహితరెడ్డి ఎన్‌సిసి విభాగంలో ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. సికింద్రబాడ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఇంటర్ గ్రూప్ పోటీలలో ప్రతిభ కనపరిచాడన్నారు. విద్యార్థిని కరెస్పాండంట్ డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి, ఇడి కీర్తి నాదెళ్ల, అభినందనలు తెలియజేశారు.

డ్రెయినేజీ పనులు త్వరగా పూర్తిచేయండి

- కమిషనర్ పి.ఆర్.మనోహర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీలో డ్రెయినేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ పి.ఆర్.మనోహర్ గుత్తేదారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఇండియన్‌బ్యాంక్‌వీధిలో జరుగుతున్న కాలువ పనులను ఆర్ఐ శ్రీనివాసులు, నగర పంచాయతీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం తొలి ప్రాధాన్యతనిస్తున్నామని, మౌలిక వసతులు కల్పనపై దృష్టి సారించామన్నారు. ముఖ్యంగా డ్రెయినేజీ కాలువను నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం పట్టణంలో డ్రెయినేజీ కాలువ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నిర్దేశించిన గడువులోగా డ్రెయినేజీ కాలువ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది సమీర్, రాంబాబు, మోహన పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి శంకర్‌యాదవ్ జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు వైభవంగా నిర్వహించారు. మండలంలో మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో స్థానిక మూడు రోడ్డు కూడలిలో బాణా సంచా టపాకాయలతో కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కాలేష, తెలుగు యుత అధ్యక్షులు గంగాధర్, రైతు విభాగం అధ్యక్షులు మహేష్, అధ్యక్షులు రెడ్డి శేఖర్‌యాదవ్, యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, ప్రతిప్, గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీ మెంబర్లు అనుబంద కమిటీ లు, యుగాంజులురెడ్డి, శివ, పెద్దన్న, రెడ్డెప్పరెడ్డి, శంకర, ఖాదర్‌బాషా, రామోహన్‌యాదవ్ పాల్గొన్నారు.

ఓటు నమోదు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

రెండు రోజులపాటు కలికిరి మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ భాగ్యలత కోరారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం5 గంటల వరకు బిఎల్ఒలు అందరు స్పెషల్ క్యాంపెయిన్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతను నూతన ఓటర్లుగా నమోదు చేయటం, చనిపోయిన వారిని జాబితా నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కంభవారిపల్లి

మండలంలోని గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపిసి చదువుతున్న ఎ.హర్ష ఎస్‌జిఎఫ్ అండర్-19 హ్యాండ్ బాల్ విభాగంలో కర్నూలు బికాంప్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 11న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మొదటి సంవత్సరం బైపిసి చదువుతున్న సుదర్శన్. శ్రీనివాస్ ఎస్‌జిఎఫ్ అండర్-19 ఆర్చరీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులు ఆటలలోనే కాక చదువులో కూడా మంచి ప్రతిభ కనబరుస్తున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం చెన్నకేశవులు,పీడీ నరేంద్రబాబు తెలిపారు.

దళితుల గ్రామ బహిష్కరణ శోచనీయం

గాలివీడు: ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలోని శానంపూడి గ్రామంలోని అరుంధతినగర్ కాలనీలో నివాసమున్న దళితులకు కుల బహిష్కరణతో పాటు గ్రామ బహిష్కరణ చేయడం శోచనీయమని జిల్లా కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి సద్దల భాస్కర్ విమర్శించారు. వారితో ఎవరైనా మాట్లాడినా 10 రూపాయలు జరిమానా విధిస్తూ డప్పు కొట్టి చాటింపు వేయించడం దారుణమన్నారు. ప్రస్తుత సమాజంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి విరుద్ధంగా దళితులను కించపరుస్తున్నారని తిరుణాలకు డబ్బులు ఇవ్వలేదని వారిని బహిష్కరించడం సిగ్గుచేటన్నారు. గ్రామ బహిష్కరణ చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి నమోదు చేసి వెంటనే రిమాండ్ తరలించాలని డిమాండ్ చేశారు.

కృష్ణంపల్లి పాఠశాలకు వంట పాత్రలు వితరణ

పుల్లంపేట: మండల పరిధిలోని కృష్ణంపల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులంతా కలసి రూ.20వేలు విలువగల వంటపాత్రలు, గ్యాస్ పొయ్యిలు పాఠశాలకు వితరణగా ఇచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సివి.రమణ తెలిపారు. పాఠశాలలో, గ్రామంలో జరిగే దైవ కార్యక్రమాలకు వంట పాత్రలను వినియోగించుకోవచ్చునని గ్రామస్తులు జరిగిందని తెలిపారు. గ్రామంలో జరిగే ఏ మంచి కార్యక్రమానికైనా ముందుంటామని గ్రామ పెద్దలు గ్రామ యువత చెప్పడం మంచి పరిణామమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సివి రమణ,ఉపాధ్యాయులు విశ్వనాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్‌ను సకాలంలో అందించాలి

లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ గోదామును శుక్రవారం అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పి.శివరామమూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక దుకాణాలకు సరఫరా చేసేనిత్యవసర వస్తువులను పరిశీలించారు. నాణ్యమైన సరుకులను చౌక దుకాణాలకు సకాలంలో పంపిణీ చేయాలని గోదాము ఇన్‌ఛార్జి మల్లికార్జునబాబుకు ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రత్యేకంగా తయారు చేయబడిన బియ్యం, కందిబేడలు, పామాయిల్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం గోదాములో నిల్వ చేయబడిన నిత్యవసర వస్తువుల దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఎన్‌బిడబ్ల్యూ కేసులను పరిష్కరించాలి :జడ్జి

ప్రజాశక్తి-నందలూరు

ఎన్‌బిడబ్ల్యూ కేసులను పరిష్కరించాలని నందలూరు జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ క్లాస్ కె.లత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కోర్టులో నాన్ బెయిలబుల్ వారెంట్లు సంబంధించి నందలూరు, రాజంపేట కోర్టు పరిధిలో గల పోలీస్ అధికారులతో జడ్జి క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 9న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ సంబంధించి రాజీ అయ్యే క్రిమినల్ కేసులను పరిష్కరించా లన్నారు. జాతీయ లోక్‌అదాలత్ సంబంధించి ప్రతిరోజు ఫ్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహిస్తామని అన్నారు. ఈ అవకాశాలను కక్షిదారులు వినియో గించుకొనేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ డిఎస్‌పి జి.ఎస్.ప్రశాంత్, రాజంపేట ఎపిపి ఎస్.రిహాన, రైల్వే కోడూరు సిఐ టి.మధుసూదన్ రెడ్డి, నందలూరు ,పెనగలూరు, పుల్లంపేట, రాజంపేట, మన్నూరు, చిట్వేలి ఎస్ఐలు మహమ్మద్ అబ్దుల్ జహీర్, బి.సుబ్బారెడ్డి, రఘురాం, వెంకటరమణ, భక్తవత్సలం, సుభాష్ చంద్రబోస్, ఎస్ఐబి ఎస్ఐ ఇస్మాయిల్ ,కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

డిఎస్‌పిని కలిసిన 'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్యను శుక్రవారం డిఆర్‌డిఎ మాజీ రాష్ట్ర అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్‌పికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నందలూరు మాజీ జడ్‌పిటిసి సభ్యులు యల్లటూరు శివరామరాజు, జడ్‌పి కో-ఆప్షన్ మాజీ సభ్యులు షబ్బీర్‌అహ్మద్, నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి పాల్గొన్నారు.

KADAPA URBAN DEVELOPMENT AUTHORITY

"ap'e-procurement Tender Notice

Tender Notice No. 18 to 20/EE/KUDAFUNDS/2023-24, Dated : 01.12.2023

S.No.	Name of the Scheme	No.of Works	ECV in (Rs.in Lakhs)
01	Civil Works	02	58.053
02	Lighting in stadium	01	9.837
	TOTAL:-		67.890

03. Bid Document Download Start Date : 02.12.2023 @ 10.30 A.M.
04. Bid Document Download End Date : 16.12.2023 @ 3.00 P.M.
05. Price Bid Opening Date : 16.12.2023 @ 4.00 P.M.

Further details can be seen at ap'e'Procurement market place in www.apeprocurement.gov.in officer inviting bid Vice Chairman, Kuda, Kadapa, A.P.

Sd/- Y.O.Nandan
Vice Chairman,
Kadapa Urban Development Authority,
YSR District.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఆర్‌డిఒ



రాజంపేట : ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి

పజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏరియా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కలగజేయాలని, ఇందుకోసం వైద్య ఆరోగ్యశాఖ తో పాటు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, అనధికారులు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. హెచ్‌ఐవితో జీవిస్తున్న వారిని వివక్షకు గురి చేయరాదని వారిని ప్రేమతో ఆదరించాలని కోరారు. జిల్లాలో హెచ్‌ఐవి తగ్గుముఖం పడుతోందని గణాంకాలు తెలుపుతున్నాయని, హెచ్‌ఐవి నిర్మూలనలో కృషి చేస్తున్న అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ చెన్నకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో హెచ్‌ఐవి పరీక్షలు ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా జరిగే విధంగా చూస్తున్నామని, అలాగే హెచ్‌ఐవి గురైన వ్యక్తులకు ఆర్‌టి కేంద్రాల్లో మందులు అందజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు లక్ష్మీప్రసన్న, సౌజన్య, వికాస్, అశోక్, ఐసిటిసి కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, టిబి సూపర్వైజర్ జయప్రకాశ్, శివరాం, జగన్, లక్ష్మీదేవి, సిద్ధిరామయ్య, ఎన్‌సిసి విద్యార్థులు, ఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **కలకడ :** ఎయిడ్స్‌వ్యాధి రహిత నవ సమాజాన్ని నిర్మిద్దామని ఎర్రకోటపల్లి కలకడ వైద్యాధికారులు కిషోర్ కుమార్‌రెడ్డి, మల్లికార్జునలు తెలిపారు. శుక్రవారం మండలంలోని కలకడ పాపిరెడ్డిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలకడ, పావి రెడ్డిగారిపల్లెలో వైద్యాధికారి ఎం.వి.కిషోర్ కుమార్ రెడ్డి, మల్లికార్జున, హెడ్ మాస్టర్ పి.శివకుమార్, ఉపాధ్యాయుడు ఎం.రమణ నాయక్. ఎం మహేష్‌నాయక్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవి ఎయిడ్స్, ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఐవి పరీక్షలు చేయించుకోండి, ఆరోగ్యంగా జీవించండి అని నినాదాలు చేశారు. కార్యక్ర మంలో ఎంపిహెచ్ఇఒ జయరామయ్య పిహెచ్‌ఎన్ కె.సుబ్బరత్నమ్మ, స్టాఫ్‌నర్స్ భారతమ్మ, ఫార్మసిస్ట్ షరీఫ్‌బాషా, ల్యాబ్ టెక్నీషియన్ జమీల్‌అహ్మద్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** ఎయిడ్స్ వ్యాధి పట్ల సరైన అవగాహన కలిగి ఎయిడ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ అన్నారు. కళాశాల విద్యార్థులతో, నిమ్మనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఇందుశేఖర్, అధ్యాపకులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** మండల కేంద్రంలో ఆదిత్య డిగ్రీకళాశాల విద్యార్థులు, కృషి సిబ్బంది ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్,ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ పాల్గొన్నారు. జ్యోతి బస్టాండ్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ హసీనా, ఎల్‌టి లక్ష్మీకాంత్, రియాజ్, సిహెచ్‌సి సిబ్బంది, కృషి సంస్థ సిబ్బంది, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, ఒఆర్ డబ్ల్యూ భారతి, మంజుల, ఉమాదేవి, గంగా రత్నం, విహెచ్‌ఎస్ హేమ, నాగరాజు పాల్గొన్నారు. **వీరబల్లి :**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జూనియర్ కళాశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొ న్నారు. **కంభంవారిపల్లి :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కంభంవారిపల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ గురించి చర్చించి, అవగాహన కలిగి చైతన్యవంతులైనప్పుడే వ్యాధి నియంత్రణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మీ, పబ్లిక్ హెల్త్ నర్సు రమాదేవి, పర్యవేక్షకురాలు రుక్మిణి, సిబ్బంది గీతా రాణి, రమణి, స్వర్ణలత, భానుప్రియ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, కృషి సిబ్బంది ప్లే కార్డులు చేతబట్టి నినాదాలు చేస్తు అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు సూపరిం టెండెంట్ వెంకట్రామయ్య, ప్రిన్సిపల్ సాయిశే ఖర్‌రెడ్డి స్టీఫిన్, కౌన్సిలర్ చంద్రమోహన్, బాలాజీ , కృషి సంస్థ సిబ్బంది ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. **కలికిరి:** ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదామని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పవన్ కుమార్ సూచించారు. కలికిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య నిపుణులు పవన్ కుమార్, కళాశాల సిబ్బంది, గిరిజ, వెంకటేశ్వరి, వైష్ణవి, ఆంజనేయులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ నుంచి మూడురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. **రామసముద్రం :** ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మాణానికి కృషి చేద్దాం-సంఘాలను నడిపించనివ్వండి అనే నినాదాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ పిలుపునిచ్చారు. కృషి సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో యన్.యస్.యస్.అధికారి సత్యనారాయణ స్వామి, రవీంద్ర, నాగరాజు, భవాని, వేదవతి, శివ, చిరంజీవి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. **చిన్నమండెం :** స్థానిక ఆదర్శపాఠశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి హెచ్‌ఐవి వైరస్ వలన సోకుతుందని విచ్చలవిడి శృంగారం, సురక్షితం కాని శృంగారము, సిరంజిలో రక్తదానం వల్ల హెచ్‌ఐవి సోకే ప్రమాదం ఉందని అన్నారు. విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు.

మరోమారు వైసిపిని ఆదరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

కుల, మత, వర్గ, పార్టీ భేదాలు లేకుండా ప్రజలందరికీ మేలు చేసిన సిఎం జగన్‌ను 2024లో శాసనసభ ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు వైసిపిని ఆదరించాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంగంవారిపల్లె సచివాలయం వద్ద మండల వైసిపి కన్వీనర్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులైన ఎంపిపి నరసింహులు, సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, సర్పంచ్ జి.శ్రీవాణిలతో కలిసి సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే డిజిటల్ బోర్డు, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కరపత్రాలను, వైఎస్ఆర్‌సిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగన్నరేళ్లుగా అనుక్షణం ప్రజలకోసం ఆలోచిస్తూ ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు. ప్రతి ఇంటిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వెలుగు కనిపిస్తోందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతం నెరవేర్చిన ఏకైక సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచారన్నారు. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మి మోసపోవద్దని, మోసపూరిత హామీలతో అధికారంలోకి రావాలని కలలు కంటున్న టిడిపి, జనసేన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జయప్ర కాష్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆర్ఐ రమణారెడ్డి, సర్పంచులు సుబ్రమణ్యం, ఉషారాణి, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, నరేందర్ రెడ్డి, నవీన్, హెూటల్ రఫీ, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** పరసతోపు గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ పార్వతమ్మ, ఎంపిటిసి సరోజమ్మల ఆధ్వర్యంలో శుక్రవారం వై నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ పతాకాన్ని, డిజిటల్ బోర్డుని,డిజిటల్ బోర్డ్‌ని నాయకులు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలతో పాటు ప్రతిపల్లెకు రోడ్లో, మౌలిక వసతులు కల్పించిన ఘనత పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి దక్కుతుంది అన్నారు. మరో మారు వైయస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిని అత్యధిక, మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు సమిష్టిగా సమన్వయంతో కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్,మండల అభివృద్ధికి ఎం టీ చైర్మన్ నారాయణరెడ్డి ,సింగల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ,నాయకులు శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి, రాజా శేఖర్ రెడ్డి, శివారెడ్డి ,కోటిరెడ్డి పాల్గొన్నారు. **కలకడ:** పారదర్శక పాలనకు జగన్ నిదర్శనంగా నిలిచారని ఎంపిపి శ్రీదేవిరవికుమార్ కొనియాడారు. మండలంలోని ఏనుగొండపాలెం పంచాయతీ లోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌నే ఎందుకు కావాలి అని కార్యక్రమం నిర్వహించి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్ నాయుడు, ఆర్‌బికె చైర్మన్ హరినాథ్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు జివి కిషోర్ ఎంపిటిసి ఈశ్వర్‌నాయుడు, రాజంపేట పార్లమెంటు ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, కుమార్‌రెడ్డి, కుమార్‌నాయుడు, ఇఒపి ఆర్‌డి లతీఫ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి జయచంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

శ్రీలక్ష్మీనరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీ పరిధిలోని ఎగువము ట్రవారిపల్లి, అక్కెమ్మగారిపల్లి వద్ద మొరుసుకాపురెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముట్ర దాయాదులచే నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ దాసరిపల్లి జయచంద్రారెడ్డి, ఆయన సతీమణి కల్పన ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని దుశ్శాలువాతో ఘనంగా నిర్వహించారు. పూలమాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో తరుగుశివారెడ్డి, మార్కిరి ఆంజనేయరెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, మామిడి గుంపులప్రభాకర్ రెడ్డి, బి.శంకర్‌రెడ్డి, ఎర్రంరెడ్డి, ముట్ర కృష్ణారెడ్డి, శ్రీరాములురెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి సిద్ధేశ్వరస్వామి వార్షికోత్సవం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల కేంద్రంలోని మదన గోపాలపురం పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీలో వెలసిన సిద్దులయ్యగుట్ట సిద్ధేశ్వర స్వామి ఆలయ 30 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నుంచి ఈనెల 4వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మేడా జానకి రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2న కలశ స్థాపన, ధ్వజారోహణం, రాత్రి8 గంటలకు రామాంజనేయ యుద్ధం, సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 3న సాయంత్రం నాలుగు గంటలకు ముగ్గుల పోటీలు, ఐదు గంటలకు కాకినాడ పీఠం వ్యవస్థాపకులు స్వామి పరిపూర్ణానందచే ఆధ్యాత్మిక ప్రవచనం, 7 గంటలకు ఖాజీపేట వారిచే హరినామ సంకీర్తన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 4న ఉదయం నాలుగు గంటలకు రుద్రాభిషేకం, ఉదయం 10 గంటలకు కామాక్షి సమేత సిద్దేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నసంతర్పణ, మధ్యాహ్నం ఒంటిగంటకు ఏలూరు వారిచే కోలాటం, నృత్య ప్రదర్శన, సాయంత్రం నాలుగు గంటలకు చెక్కభజన, రాత్రి 8 గంటలకు స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించిన ఆక్రమణదారులపై చర్యలు తప్పవని పుల్లంపేట తహశీల్దార్ నరసింహకుమార్ తెలిపారు. శుక్రవారం తిప్పాయిపల్లి రెవిన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 619లో ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణలను రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా నరసింహ కుమార్ మాట్లాడుతూ తిప్పాయిపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వేనెంబర్ 619లో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు ఉన్నాయని ఫిర్యాదు అందిందని, ఫిర్యాదు మేరకు సంబంధిత సర్వే నంబర్‌ను సర్వే చేసినట్లు తెలిపారు. 25 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేయడం జరిగిందని, కబ్జా చేసిన భూ ఆక్రమణలను తొలగించినట్లు చెప్పారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే పేదవారైనా, పెద్దవారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, నిబంధనలకు అనుగుణంగా తప్పనిసరిగా ఆక్రమణలు తొలగిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఆర్ఐ, విఆర్ఒ సోమశేఖర్‌రెడ్డి, విఆర్ఎలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి అర్బన్, రూరల్ మండలాల యుటిఎఫ్ నూతన కమిటీల ఎన్నికను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, మండలాలు ఇన్‌ఛార్జి పురం వెంకటరమణ, డివిజన్ కన్వీనర్ సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎంపికచేశారు. పట్టణ అధ్యక్షులుగా, పల్లిగట్ల భానుమూర్తి, సహ అధ్యక్షులుగా శీనప్ప, బి.భార్గవి. ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ, కార్యదర్శులుగా హస్సన్‌బాషాను, మునిరాజా, అంజప్ప జులాన్‌బాషా, ఉదయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా పి.వెంకటరమణ, సుధాకర్ జి.రామాంజనేయులను ఎన్నుకున్నారు. మదనపల్లి గ్రామీణ మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా విజయ్ కుమార్, అధ్యక్షులుగా గాలి రవీంద్ర. సహాధ్యక్షులుగా సఫివుల్లా, పద్మావతమ్మ ప్రధాన కార్యదర్శిగా మల్లేశ్వరబాబు, ట్రెజరర్‌గా గంగులప్ప, కార్యదర్శులుగా బాబునాయక్, సురేంద్రను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా సుధాకర్ నాయుడు,సురేంద్ర, ఎన్ శ్రీనివా సులు, లక్ష్మీపతిలను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు హేమలత, జిల్లా కార్యదర్శి సుధాకర్‌నాయుడు, భాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.

మహారాజ శ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

SOP No 6/2023

1.షేక్ ముబీనా భర్త లేట్ షేక్ షబ్బీర్, వయస్సు 41 సం
2. షేక్ బీ జాన్ భర్త లేట్ ఖాదర్ వల్లి, వయస్సు 68 సం
3.షేక్ మహమ్మద్ ఫైజాల్ తండ్రి లేట్ షేక్ షబ్బీర్ , వయస్సు 8 సం
4.షేక్ మహమ్మద్ ఫయాజ్ తండ్రి లేట్ షేక్ షబ్బీర్ వయస్సు 7 సం
3,4 మైనర్లు రెప్రేజెంట్డ్ బె డ్ బై వారి తల్లి పిటిషనర్ నెంబ్ 1, వీరందరిది డోర్ నెంబర్ 5/351, కొలిమి వీధి, రాజంపేట టౌన్ & మండలం.

...పిటిషనర్లు

వర్సెస్

నిల్. ...రెస్పాండెంట్లు

పిటిషనర్లు 1 నుండి 4, పిటిషనర్ నెంబర్ 1 భర్త షేక్ షబ్బీర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజంపేట మెయిన్ శాఖలో వేసిన ఫిక్స్ డ్ మొత్తం రూ 20, 27, 905/- వారికి చెందవలనని కొరుచూ పిటిషనర్ల పేర సక్సషన్ సర్టిఫికెట్ మంజూరు చేయవలసినది గాపై పిటీషన్ దాఖలు చేసి యుంటున్నారు. ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 14.12.2024 తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో స్వయంగా గానీ , వకీలు ద్వారా గానీ హాజరై మనవి చేసుకోనంతట పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
ఏ.వి సుబ్రమణ్యం
అడ్వకేట్, నందలూరు

మహారాజ శ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.A.No :.226/2022 in O.S.No.143/2018

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, బోయనపల్లి, రెప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్. ...పిటిషనర్/వాది

వర్సెస్

కాకలూరి గంగిరెడ్డి డైడ్ హిజ్ ఎల్ ఆర్స్
3.చంగల్ రెడ్డి తండ్రి మారారెడ్డి పులపుత్తూరు గ్రామం & పోస్ట్, రాజంపేట మండలం
4. కాకలూరి శివ శంకర్ రెడ్డి తండ్రి లేటు గంగిరెడ్డి
5.కాకలూరి వేణుగోపాల్ రెడ్డి తండ్రి లేట్ గంగిరెడ్డి
...4 & 5 రెస్పాండెంట్ల నివాసం తాళ్లపాక గ్రామం & పోస్టు రాజంపేట మండలం

నోటీసు

పిటీషనరు/వాది ధావాలో ఒకటవ ప్రతివాది చనిపోగా 3 నుండి 5 రెస్పాండెంట్లను వారసులుగా చేర్చమని పై పిటిషన్ దాఖలు చేసి యుంటున్నారు. లో 1 నుండి 3 రెస్పాండెంట్లకు నోటీసులు పంపినను తీసుకోలేదు. కావున 1 నుండి 3 రెస్పాండెంట్లు 04.01.2024 వ తేదీన ఉదయం 10 గంటలకు పై కోర్టులో హాజరై మనవి చేసుకోనంతట పరోక్షమున తీర్మానించబడును

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
ఏ.వి సుబ్రమణ్యం
అడ్వకేట్, నందలూరు

పాస్‌పోర్టు దారిపోయినది

వరగాని వినయ్‌కుమార్, తండ్రి వరగాని సురేంద్ర, డి.నెం.14-261, గొల్లపల్లి, వాయల్పాడు (మం), అన్నమయ్య జిల్లా, ఎ.పి. నాకు సంబంధించిన పాస్‌పోర్టు నెం.T8798265, 20.11.2023వ తేదీన గొల్లపల్లి నుండి వాయల్పాడుకు బైక్‌పై వెళ్ళుచున్నప్పుడు పొరపాటున దారిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్సుకు తెలిపినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

వరగాని వినయ్‌కుమార్
8985161432

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 89/2012
in OS No: 88/2009

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్టీసీ శాఖ రాజంపేట రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్

...DHr/Plaintiff

వర్సెస్

2.సయ్యద్ మునవర్ తండ్రీ లేట్ చాంద్ బాష, సాకిన్ అప్పయ్యరాజుపేట గ్రామం & పోస్ట్ పుల్లంపేట మండలం.

...JDrs 2/Deffendent

నోటీసు

వాది/DHr మీ పై దాఖలు చేసిన పై ఇ.పీ 23.01.2024 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో వాయిదా ఉన్నది. మీరు పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమందు పై ఇ.పి తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
యస్.రవీంద్ర
DHr/వాదిపరం అడ్వకేట్,
రాజంపేట

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No : 4/2022
in O.S. No: 146/2016

కొండేటి వెంకటసుబ్బయ్య తండ్రి లేట్ సుబ్బయ్య, అరవపల్లి, నందలూరు, కడప జిల్లా.

...DHr/Plaintiff

వర్సెస్

1. మాచుపల్లి కృష్ణమూర్తి తండ్రీ లేట్ సుబ్బన్న,
2.మాచుపల్లి ఎల్లమ్మ భర్త కృష్ణమూర్తి అరవపల్లి, నందలూరు, కడప జిల్లా.

...JDrs/Deffendent

నోటీసు

వాది/DHr మీ పై దాఖలు చేసిన పై ఇ.పీ 05.12.2023 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో వాయిదా ఉన్నది.మీరు పై కోర్టులో హాజరై మనవి చేసుకోగలరు. లేనంతట మీ పరోక్షమందు పై ఇ.పీ తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
యస్.రవీంద్ర
DHr/వాదిపరం అడ్వకేట్,
రాజంపేట

మహారాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 80/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ , పుల్లంపేట, రెప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, పుల్లంపేట. ...వాది

వర్సెస్

కట్టె గంగిరెడ్డి డైడ్ అతని వారసులైన కుమారులు, కుమార్తె,
కట్టె మదన్ మోహన్ రెడ్డి తండ్రి లేట్ గంగిరెడ్డి
కట్టె రామాంజనేయ రెడ్డి తండ్రి లేట్ గంగిరెడ్డి
కట్టె రాజశేఖర్ రెడ్డి తండ్రి లేట్ గంగిరెడ్డి
కట్టె అంజలి తండ్రి లేట్ గంగిరెడ్డి
అందరూ దలవాయిపల్లి, పుల్లంపేట, మండలం, అన్నమయ్య జిల్లా.

...ప్రతివాదులు D2,D3,D5,D6

బ్యాంక్ వారు మీ పైన గౌరవ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీ తండ్రి గారి బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు కేసు వాయిదా 06.12 2023 తేదీ ఉదయం 10.30 గంటలకు మీరుపై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను.లేనంతట శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఖండితంగా తెలపడమైనది.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//
జి. రామచంద్ర, బి.కాం., బి.ఎల్.,
వాదిపరం అడ్వకేట్, రాజంపేట.

క్రైం కార్నర్

కల్వర్టును ఢీకొన్న పాల ట్యాంకర్ : డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కల్వర్టును ఢీకొని పాల ట్యాంకర్ బోల్తాపడిన ప్రమాదంలో డ్రైవర్ దుర్మరణం పాలైన సంఘ టన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు..గురువారం రాత్రి పలమనేరు నుంచి కర్నూలుకు వెళ్తున్న పాల ట్యాంకర్ మండల పరిధిలోని కాండ్లమడుగు క్రాస్ సమీపంలోని ఖూనీ తోపు వద్దకు రాగానే కల్వర్టును ఢీకొని బోల్తా పడిందన్నారు. ప్రమాద స్థలంలోనే డ్రైవర్ శ్రీనివాసులు మృతి చెందాడని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్



పఠాన్‌నాసిర్‌ఖాన్(ఫైల్ ఫొటో)

అతివేగంగా వచ్చిన ఆర్‌టిసి బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటన పట్టణంలోని ట్రాంక్ రోడ్డు హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని కొత్తపల్లికు చెందిన పఠాన్‌నాసిర్‌ఖాన్ (17) శుక్రవారం కావడంతో నమాజు చేసుకున్న అనంతరం ఇంటి నుంచి బోజనం చేసి మృతుడు పనిచేస్తున్న మెకానిక్ షాపుకు బయలుదేరారని చెప్పారు. ఇదే సమయంలో పుంగనూర్ డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు రాయచోటి నుంచి కడపకు వెళ్తున్న క్రమంలో ట్రంక్‌రోడ్ వద్ద ద్విచక్ర వాహనంకు వేగంగా ఢీకొట్టిందని అన్నారు. ఈ ప్రమాదంలో పఠాన్ నాసిర్‌ఖాన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ద్విచక్ర వాహన మెకానిక్‌గా పనిచేస్తుండేవాడని అన్నారు. బస్సు డ్రైవర్ వేగంగా నడపడంతోనే ప్రమాదం జరిగిందని మృతుడి కుటుంబ సభ్యులు ఆరో పించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.